
## మంత్రుల పర్యటనకు


# పకడ్బందీగా ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- నేడు ఖమ్మం, పాలేరు, మధిర నియోజకవర్గాల్లో సమీకృత గురుకులాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన
- ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలలో గురుకుల సముదాయ స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం,నవభూమి బ్యూరో, అక్టోబర్ 09 :** అక్టోబర్ 11న ఖమ్మం జిల్లాలో జరిగే ఉపముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమీకృత గురుకులాల సముదాయాలు నిర్మించే స్థలాలను పరిశీలించారు. పాలేరు నియోజకవర్గానికి సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పోన్నెకల్లు వద్ద , ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి రఘునాథపాలెం మండలం జింకల తండా వద్ద నూతనంగా నిర్మించనున్న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ స్థలాలను కలెక్టర్ పరిశీలించి, మంత్రుల పర్యటనకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయం నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో భాగంగా తొలి విడతలో జిల్లాలోని ఖమ్మం, పాలేరు, మధిర అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్మాణాలకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పాలేరు నియోజకవర్గానికి సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పోన్నెకల్లు వద్ద , ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం జింకల తండా వద్ద, మధిర నియోజకవర్గం సంబంధించి బోనకల్ మండలం లక్ష్మీపురంలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయాలు నిర్మిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 11న ఖమ్మం జిల్లాలో మంజూరైన సమీకృత గురుకులాలకు డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు హాజరై శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. అక్టోబర్ 11న ఉదయం 9 గంటలకు పాలేరు నియోజకవర్గం, 11 గంటలకు మధిర నియోజకవర్గం, మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మం నియోజకవర్గంలో శంకుస్థాపన చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, సభా స్థలం, సౌండ్ సిస్టం, ప్రజలకు సరిపడా కుర్చీలు, టెంట్, సభా వేదిక, పైలాన్ ఫోటో, వీడియోలతో అవగాహన ప్రదర్శన కోసం ఎల్ఈడీ ప్యానెల్ ఏర్పాటు, త్రాగునీరు సౌకర్యం, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా వసతుల కల్పన వంటి అంశాలను ప్రత్యేకంగా పరిశీలించి ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, ఎస్ఇ ఆర్ అండ్ బి హేమలత, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, అధికారులు, తదితరులు ఉన్నారు





నవభూమి
జిల్లా అనుబంధం
10 అక్టోబర్,2024 గురువారం పేజిలు:9
www.epaper.navabhoomi.in


# కుల వృత్తులను ప్రోత్సహిస్తాం



**కూసుమంచి-నవభూమి :** కుల వృత్తులను ప్రోత్సహిస్తే అనేక లక్షల కుటుంబాలకు ఉపాధి కలుగుతుందనే భావనతో రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పాలేరు రిజర్వాయర్‌లో ఇటీవల వరదలతో నష్టపోయిన మత్స్యకారుల కుటుంబాలను ఆదుకుంటామని అన్నారు. ఇది మంచినీటి చెరువు కావడంతో ఇందులో చేపలతోపాటు రొయ్యల పెంపకానికి కూడా అవకాశం ఉందని అన్నారు.అందువల్ల రొయ్య పిల్లలు కూడా పోసి ఎక్కువ ఆదాయాన్ని పొందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర మత్స్య అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ అధ్యక్షతన పాలేరు రిజర్వాయర్‌లో మంగళవారం జరిగిన చేప పిల్లల విడుదల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జలాశయంలో చేపపిల్లలను వదిలిన అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ.. ఇటీవలి వరదలకు తెప్పలు, వలలు నష్టపోయిన మత్స్యకారులను ఆదుకునేందుకు ప్రకృతి విపత్తుల నిధులు ఎలా కేటాయించాలనే విషయంపై మత్స్యశాఖ కమిషనర్‌తో చర్చించి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.పాలేరులో ప్రస్తుతం 7 లక్షల చేప పిల్లలు వదులుతున్నామని, ఇంకా కావాలని అడుతున్నందున మిగిలిన వాటిని కూడా ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఆయా సమస్యలను పలువురు మత్స్యకారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వాటన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. పాలేరు మత్స్య సంపదకు పూర్వ వైభవం తెస్తామని అన్నారు. మత్స్యశాఖ ఛైర్మన్ సాయికుమార్ మాట్లాడుతూ అవకాశం ఉన్న ప్రతిచోటా చేపల పెంపకానికి చర్యలు చేపడతామని అన్నారు.ఇరిగేషన్ ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు, అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, అడ్‌హక్ కమిటీ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, పాలేరు మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు ఇస్లావత్ ఉపేందర్, జిల్లా అధికారి శివప్రసాద్ తదితరులు ప్రసంగించారు. కాగా, ఎనిమిదేళ్లుగా ఎన్నికలు జరగని పాలేరు మత్స్యకారుల సంఘానికి ఇప్పుడైనా ఎన్నికలు జరపాలని కోరుతూ మత్స్యకారులు మంత్రికి వినతిపత్రం అందించారు. దళారులను రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే, మత్స్యకారుల్లోని వర్గపోరు సభలో కనిపించింది.



## శ్రీ వెంకటేశ్వర సేవా సమితి మహిళలకు చీరలు అందజేత





ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 9 : మండల పరిధిలోని జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవా సమితి మహిళా సేవకులకు ఖమ్మం పట్టణానికి చెందిన కేవీఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్ళూరి కోటేశ్వరరావు, నిర్మల కుమారి దంపతులు దసరా కానుకగా బుధవారం చీరలను అందజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు దంపతులు మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా,నిస్వార్ధంతో శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవా సమితి ద్వారా అన్నవితరణ జరుగుతుందన్నారు. గత పదేళ్లగా ఆలయానికి వస్తున్న భక్తులకు అన్నదానం చేసేందుకు సహకరిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. జమలాపురం గ్రామానికి చెందిన కొందరు మహిళలు మేము సైతమంటూ ప్రతి శనివారం నాడు తమ సొంత పనులను మానుకొని శ్రీవారి భక్తులకు సేవ చేసేందుకు ముందుకు వచ్చారని,వారిని ఈ శరన్నవరాత్రుల సందర్భంగా సత్కరించడం అమ్మవారి సేవగా తాము భావిస్తున్నట్లు తెలిపారు. తమను సత్కరించి నందుకు నిర్మలమైన మనసున్న తుళ్ళూరి కోటేశ్వరరావు,నిర్మల కుమారి దంపతులకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి నిర్వాహకులు ఎల్వీ నారాయణరెడ్డి,బొబ్బ కృష్ణ ప్రసాద్,వీరమాచనేని వెంకట కృష్ణారావు (నాని),కాకుమాను లీలాకృష్ణ,చొప్పవరపు శ్రీనివాసరావు,ఇరుకులపాటి వెంకట్రావు,సేవా సమితి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో వ్యవసాయ రుణాలు అందించాలి

### గుండాల మండల కేంద్రంలో ఏటీఎం ఏర్పాటు చేయాలి

**గుండాల అక్టోబర్ 9 నవభూమి:** రైతులకు సకాలంలో పంట రుణాలు అందించాలని నవ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఎస్బిఐ ఆర్ఎం సత్యనారాయణ కి వినతి పత్రం అందించారు. సుమారు పది నెలల క్రితం అర్జీ పెట్టుకున్న రైతులకు ఇప్పటివరకు పంట రుణం అందలేదని, వెంటనే రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గుండాల మండల కేంద్రంలో ఏటీఎం సేవలు లేక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ఏటీఎం ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్, టీ నాగరాజు, జి లాలయ్య, కే సంతోష్, కే సతీష్, బి వినయ్, ఎస్ కే ఆజాద్ తదితరులు పాల్గొన్నారు



# సకాలంలో వ్యవసాయ రుణాలు అందించాలి

- స్వామి వారి సన్నిధిలో సామూహిక శ్రీ చండీ హెూమం
- సరస్వతీదేవి అలంకారంతో భక్తులకు అమ్మవారి దర్శనం





ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 9 : తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో దసరా పండుగను పురస్కరించు కొని జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రోత్సవములలో నేడు బుధవారం భక్తులచే సామూహిక శ్రీ చండీ హెూమం ను ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు ఉదయం 5 గంటల నుండి నిత్య పూజ కార్యక్రమములు,గోపూజలు నిర్వహించారు. శుద్ధ సప్తమి మూలా నక్షత్రం సందర్భంగా అర్చకులు మూర్తి రఘురామకృష్ణ శాస్త్రి ఆధ్వర్యంలో పద్మావతి అమ్మవారికి శ్రీ సరస్వతి దేవి అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు స్వామి వారి నిత్యా అన్నదాన సత్రంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ మాట్లాడుతూ ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవ ములు భక్తులు దాతల సహకారంతో ఎంతో వైభవంగా జరుగుతున్నా యన్నారు. గురువారం దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారిని దుర్గాదేవి అలంకారం చేసి భక్తులకు దర్శనం కల్పించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి, ఆలయ పర్యవేక్ష కులు కే విజయ కుమారి, సోమయ్య,కృష్ణ ప్రసాద్, అర్చకులు మురళీమోహన్ శర్మ,వెంకట రమణ,రాజీవ్ శర్మ,సుదర్శన్ శాస్త్రి,రఘు రామకృష్ణశాస్త్రి,చక్రధర్ వేద పండితులు, సిబ్బంది,గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# కనుమరుగై పోతున్న కుటుంబ బాంధవ్యాలు

**బూర్గంపాడు అక్టోబర్ 9 నవభూమి:** మన జీవితంలో స్నేహితులు ఇతరులు ఆకాశంలో మేఘాలాంటోళ్ళు వస్తుంటారు, వెళుతుంటారు. కానీ కుటుంబ సభ్యులు ఆకాశము లాంటివారు ఎప్పుడు మనతోనే ఉంటారు. ఒకప్పుడు ఉమ్మడి లేదా సంయుక్త కుటుంబం ఉండేది. అలా ఉండటం వలన చాలా ఉపయోగం ఉండేది. కుటుంబంలో క్రమశిక్షణ సమస్యలు పరిష్కారం సంయుక్త కుటుంబంలో ఆనందం, లాభాలు, నష్టాలు సమస్యలు వస్తే ఎలా నివారించాలని మాట్లాడుకునేవారు. ఉమ్మడి కుటుంబం వలన ఎంతో ఐక్యత, ప్రేమ కనపడుతుంది ఉమ్మడి కుటుంబాలు చిలిపోవటానికి మానవ సంబంధం వ్యాపార సంబంధంలా మారటమేనని ప్రధానంగా డబ్బుకు ప్రాధాన్యతను ఇవ్వటమేనని సామాజిక నిపుణులు అభిప్రాయం పడుతున్నారు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబం ఇప్పుడు చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అంటున్నారు. నేను, నాది అనేది ప్రేమానురాగాలు లేకుండా చేస్తుంది ఈ డబ్బు దీనివల్ల కుటుంబ వ్యవస్థ కూలిపోతుంది ఉమ్మడి కుటుంబం ఒక పెద్దరికంలో నడుస్తూ అందరినీ సంతోషపరుస్తుంది. అమ్మ నాన్న నానమ్మ తాతయ్య అమ్మమ్మ తాతయ్య అత్త మామ పెదనాన్న పెద్దమ్మ పిన్ని బాబాయ్ అన్న తమ్ముడు అక్క చెల్లి.... ఏ సమాజానికి అయినా తొలిమెట్టు కుటుంబమే. అందరూ కలిసి ఉంటే కష్టసుఖాలు పంచుకుంటారు విడిగా ఉంటే ఎవరి దారి వారిదే చిన్నప్పుడు పిల్లలు మా అమ్మ అంటే ఇంకొకళ్ళు మీ అమ్మ కాదు అమ్మే అంటుంటారు. పిల్లలు పెద్దవాళ్ళు అయ్యాక తల్లిదండ్రులు వృద్ధులయ్యాక మీ అమ్మ అని ఒకరంటే కాదు మీ అమ్మని ఇంకొకరు అంటారు. అదేంటో విచిత్రం పదిమందిని కన్నా తల్లిదండ్రులు వారికి ఏ కష్టం రాకుండా పెంచి పూజిస్తారు. ఆ పదిమందే ఇద్దరిని చూడటానికి కష్టంగా భావిస్తారు ఐక్యత వలన ప్రేమ అర్థం చేసుకునే మనసు సంతోషము, సమాధానం, మేలు ఉంటుంది. దేవుడు కుటుంబ వ్యవస్థను ఎందుకు ఏర్పరిచాడు ఉపమానం.... ఒక వ్యక్తి ద్రాక్ష పళ్ళు కొనటానికి షాప్ కి వెళ్ళాడట అక్కడ అతన్ని అడిగాడు ఈ గుత్తితో(గెల )ఉన్న ద్రాక్ష పళ్ళు ఎంత అని 120 రూపాయలు చెప్పాడు. యజమాని అప్పుడు కింద ఉన్న వాటిని చూసి ఇది ఎంత అని అడిగాడట 60 రూపాయలు అని చెప్పాడు యజమానుడు అదేంటి ఇంత తక్కువ అని అడిగాడట అప్పుడు యజమానుడు చెప్పాడు. గుత్తితో ఉన్నవి కాబట్టే ఎక్కువ ఖరీదు విడివిడిగా ఉన్నాయి. కాబట్టి తక్కువ ఖరీదు అని చెప్పారట చూశారు కదా ఐక్యంగా ఉంటే విలువ బలము అందుకే పెద్దలంటారు ఐక్యమత్యమే మహాబలం.



## బనిగండ్లపాడు,మామునూరు అంగన్వాడి సెంటర్లలో బతుకమ్మ సంబరాలు





**ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 9:** మండల పరిధిలోని బనిగండ్లపాడు, మామునూరు గ్రామాల లోని అంగన్వాడి కేంద్ర లలో బనిగండ్లపాడు సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ టి సరిత ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు, ఆటల పోటీలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అంగన్ వాడి ఉపాధ్యాయులు,సిబ్బంది ఆధ్వర్యం లో రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆట,పాటలాడారు.కిషోర బాలబాలికలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అంద జేశారు.చిన్నారులకు 1098 మరియు 181 హెల్ప్ లైన్స్ నెంబర్లపై అవగాహన కార్యక్రమం సరిత ఆధ్వర్యంలో నిర్వహించారు.చెడు స్పర్శ,మంచి స్పర్ష లపై, బాల్య వివాహాలు,రక్త హీనత,పోషక ఆహారం లపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింత లకు,చిన్నారులకు,గర్భిణీ లకు అందుతున్న ప్రయోజనాలను సద్విని యోగం చేసుకోవాలన్నారు.గర్భిణీలు,బాలింతలు,చిన్నారులు పోషక ఆహారం తీసుకోవాలని అన్నారు.దసరా పండుగ సందర్భంగా తల్లులకు, బాలింతలకు,గర్భిణీలకు, చిన్నారులకు శుభాకాంక్ష లు తెలిపారు.ఈ కార్య క్రమంలో అంగనవాడి టీచర్లు మహాలక్ష్మి,జ్యోతి, మేరీ,ఉమా,ఆశా కార్యకర్తలు సుధా, ధనలక్ష్మి,సుజాత, చిన్నారులు,వారి తల్లి దండ్రులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 20న హైదరాబాదులో టియుసిఐలో ఇఫ్టూ విలీనం

### ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు

**పాల్వంచ అక్టోబర్ 9 నవభూమి ప్రతినిధి:** పట్టణ పరిధి లోని సిపిఐ ఎంఎల్-మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో బుధవారం టియుసిఐ సభను జయప్రదం చేయాలని కేంద్ర కమిటీ ముద్రించిన పోస్టర్లను ఐఎఫ్టియు జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిమ్మల రాంబాబు మాట్లాడుతూ విప్లవ పార్టీల కలయిక ప్రజా ఉద్యమాలకు మంచి పరిస్థితులను కల్పిస్తున్నదన్నారు. సుమారు 18 రాష్ట్రాలలో నిర్మాణం కలిగి ఉన్న మూడు విప్లవ పార్టీల అనుబంధ కార్మిక సంఘాలు ఒకే సంఘం గా ఏర్పడబోతున్నాయని అట్టి సంఘానికి ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా నామకరణం చేయబోతున్నారని తెలిపారు. అందులో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఇఫ్ట్ )విలీనం అవుతున్న సందర్భగా అక్టోబర్ 20న హైదరాబాదులో గొప్ప విలీన బహిరంగ సభ జరుగనున్నట్లు తెలిపారు. ఈ సభకు కార్మికులు, కార్మిక అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఫ్ట్ పాల్వంచ ఏరియా కమిటీ అధ్యక్షులు వేల్పుల రమేష్, సిపిఐ ఎంఎల్-మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి పూణెం రమేష్, మండల నాయకులు తాటి నాగరాజు పాల్గొన్నారు.




### డంపింగ్ యార్డ్ వద్ద చెత్త డిస్పోజల్‌కు

# ప్రణాళికలు రూపొందించాలి

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డంపింగ్ యార్డు అప్రోచ్, ఇంటర్నల్ సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి





**ఖమ్మం,నవభూమి బ్యూరో, అక్టోబర్09:** డంపింగ్ యార్డ్ వద్ద చెత్త డిస్పోజల్ కు ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పర్యటించి ఒకటవ డివిజన్ టి.ఎన్.జి.ఓస్. కాలనీలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు ఒక కోటి 15 లక్షల రూపాయలతో చేపట్టిన డంపింగ్ యార్డు అప్రోచ్, ఇంటర్నల్ సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వ విజయ్ బాబు లతో కలిసి శంకుస్థాపన చేశారు. డంపింగ్ యార్డ్ నిర్వహణ ప్రణాళికలు, తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించేందుకు ప్రణాళికలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ఏర్పాటు సంబంధిత అంశాల వివరాలను మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులతో మాట్లాడుతూ, డంపింగ్ యార్డ్ వద్ద ఒకే చోట పెద్ద ఎత్తున చెత్త డంప్ చేయడం వల్ల ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని, చెత్తను ఎప్పటికప్పుడు డిస్పోజ్ చేయాలని అన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరువేరు సేకరణపై మున్సిపల్ సిబ్బందికి శిక్షణ అందించాలని, ప్రజలలో కూడా అవగాహన కల్పించాలని అన్నారు. డంపింగ్ యార్డ్ వద్ద వేసిన చెత్త డిస్పోజ్ ప్రణాళిక తప్పనిసరిగా ఉండాలని లేని పక్షంలో స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఉంటాయని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా



ఇండ్లకు కూడా రోడ్డు సౌకర్యం ఉండేలా ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఒకటవ డివిజన్ లో డంపింగ్ యార్డ్ అప్రోచ్ రోడ్, అంతర్గత రోడ్లకు ప్రభుత్వం కోటి 15 లక్షల రూపాయలు మంజూరు చేసిందని, ఈ నిధులను సద్వినియోగం చేసుకుంటూ నాణ్యతతో కూడిన రోడ్లు, అగ్రిమెంట్ సమయంలోగా వేయాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటవ డివిజన్ కార్పొరేటర్ తేజావత్ హుస్సేన్, ఖమ్మం ఆర్డీఓ గణేష్, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ సిహెచ్. స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా పంట రుణాలు ఇవ్వాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్ఎంకి వినతి

**గుండాల అక్టోబర్ 9 నవభూమి:** గుండాల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా( ఎస్బిఐ) బ్యాంకులో కొత్త పంట రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో జిల్లా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) రీజినల్ మేనేజర్( ఆర్ ఎం) సత్యనారాయణ కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలి సంఘం ( ఏఐకేఎంఎస్) మండల నాయకులు గడ్డంలాలయ్య, ఈసం కృష్ణ, కల్తి నరసింహారావు, గొగ్గల శ్రీను మాట్లాడుతూ గుండాల ఎస్బిఐ బ్యాంకులో 400 దరఖాస్తులకు పైగా పెండింగ్ లో ఉన్నాయని, అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్ )ఆధ్వర్యంలో ఈనెల 5వ తారీఖున ఎస్బిఐ బ్యాంక్ ముందు ధర్నా నిర్వహించడం జరిగిందని, దీనికి స్పందించిన బ్యాంకు మేనేజర్ రీజినల్ మేనేజర్ (ఆర్ ఎం)తో మాట్లాడడంతో బుధవారం వచ్చి దరఖాస్తులు పరిశీలిస్తానని హామీ ఇచ్చిన ఆర్ఎం కొత్తగా పంట రుణాలు కొరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు పరిశీలించి వెంటనే కొత్త రుణాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ నాయకులు, కొత్తగా పంట రుణాలు కొరకు దరఖాస్తు చేసుకున్న రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కాన్షీరాం వర్ధంతి



**గుండాల అక్టోబర్ 9 నవభూమి:** గుండాల మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్సిరాం 18వ వర్ధంతి కార్యక్రమాన్ని గుండాల మండలం కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ, ఆదివాసి సంక్షేమ పరిషత్ దళిత శక్తి ప్రోగ్రాం ప్రజాపంథా ఆధ్వర్యంలో కాన్షిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బహుజన్ సమాజ్ పార్టీ భద్రాది కొత్తగూడెం జిల్లా నాయకులు బొమ్మర్ల రాంబాబు మాట్లాడుతూ ఈ దేశంలో బహుజన రాజ్యాధికారం కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహానుభావుడు ఉన్నారు. తుదిశ్వాస వరకు పేదల అభ్యున్నతి కోసం పోరాడిన గొప్ప నాయకుడని అలాంటి వ్యక్తి ఈ దేశంలో అరుదని అన్నారు. ఆ మహానుభావుడు ఆశయాల కోసం బహుజన విద్యావంతులు మేధావులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బహుజన్ సమాజ్ పార్టీ పినపాక నియోజకవర్గ నాయకులు ఎనగంటి సంపత్, ఎనగంటి అనిల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కాన్సిరాం వర్ధంతి కార్యక్రమాన్ని అధికారికంగా జరిపి భారతరత్న అవార్డు ప్రకటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు చంద్రయదొర, న్యూడెమోక్రసీ నాయకులు గడ్డం లాలయ్య, దళిత శక్తి నాయకులు కొప్పుల జీవన్, ప్రజాపంథా నాయకులు కోడూరి జగన్, స్వచ్ఛంద సేవ సంస్థ సేవ నాయకులు ఎస్కే ఆజాద్, బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆపదలో ఉన్నవారికి అండగా కాంగ్రెస్ నాయకురాలు భూక్య శ్రీదేవి నాయక్



**రుద్రంపూర్ అక్టోబర్ 9 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ధన్బాద్ గ్రామపంచాయతీలో రాజు అనే యువకుడు పనిచేస్తున్నాడు. గ్రామ సెక్రెటరీ ఉపేందర్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిషన్ పోలు ఎక్కించి విద్యుత్ స్ట్రీట్ లైట్ పెట్టించే ప్రయత్నం చేశాడు. విద్యుత్ పోలు ఎక్కి లైట్ పెట్టే క్రమంలో అనుకోకుండా కరెంటు తీగలకు విద్యుత్ సరఫరా అయ్యింది. పోల్ పై ఉన్న రాజుకు కూడా కరెంట్ షాక్ తగిలింది. కరెంటు తీగలను పట్టుకుని ఉన్న రాజు అప్రమత్తమై వెంటనే ఆ తీగలను వదిలించుకునే ప్రయత్నం చేసి పోలు పైనుంచి కిందకు పడిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. ఇది గమనించిన సెక్రటరీ ఉపేందర్ వెంటనే అతని దగ్గరకు చేరుకొని అపస్మారస్థితిలో ఉన్న రాజును స్పృహలోకి తెచ్చాడు. స్పృహలోకి వచ్చిన రాజును ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించి వెన్నముఖ ఫ్యాక్చర్ అయిందని వెల్లడించారు. వెంటనే కుటుంబ సభ్యులంతా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించి చికిత్స చేయించారు. అనంతరం రెండు నెలలు ఖచ్చితంగా బెడ్ రెస్ట్ తీసుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ నాయకురాలు భూక్య శ్రీదేవి నాయక్ పేదరికంలో ఉన్న రాజును పరామర్శించి నిత్యవసర సరుకులు ఇప్పించి నేనున్నానంటూ ధైర్యాన్ని నింపారు. ఏ అవసరమున్న ఏ సమయమైనా అయినా నాకు చెప్పాలని సూచించారు. గ్రామస్తులకు అండగా నిలబడుతూ సేవా దృక్పథంతో ఉన్న భూక్య శ్రీదేవి నాయక్ ను గ్రామస్తులు అభినందించారు.

# సరస్వతీ దేవి పూజలో పాల్గొన్న తహసిల్దార్

**ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 9 :** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో శ్రీ విజయ కోదండరామ స్వామి ఆలయంలో శ్రీ దుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లోజరుగుతున్న దేవి శరన్న నవరాత్రులు ఏడవ రోజు బుధవారం జరిగిన సరస్వతి పూజ కార్యక్రమాల్లో ఎర్రుపాలెం తాసిల్దార్ మన్నే ఉషా శారద పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదాంతం రాధాకృష్ణమా చార్యులు సరస్వతిదేవి అలంకారం చేసి భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు,సహస్ర పుష్పార్చన,నీరాజనం, ఉదయం 9 గంటలకు మహిళలచే సామూహిక కుంకుమ పూజ,కార్య క్రమాలు ఘనంగా నిర్వహించారు.సరస్వతి దేవి అవతారం కావటంతో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వ హించారు.ఈ సందర్భంగా బాల,బాలికలకు భగవద్గీత శ్లోకాల పోటీ,మహా భారతం,రామాయణం క్విజ్ పోటీలను శ్రీ దుర్గాదేవి దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వ హించారు.గెలుపొందిన వారికి ముఖ్య అతిథిగా హాజరైన తాశీల్దార్ మన్నే ఉషా శారద బహుమతు లను అందజేశారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్య క్రమంలో శ్రీ దుర్గా దేవి ఉత్సవ కమిటీసభ్యులు, గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.



# జిల్లాలో 1,50,000 ఎకరాలలో మునగ సాగు

■ కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం అక్టోబర్ 9 నవభూమి ప్రతినిధి :** జిల్లాలోని నర్సరీలు, మొరింగా ప్లాంటేషన్, అజోల్ల పెంపకం, కెనాల్ బండ్ ప్లాంటేషన్,మహిళా శక్తి యూనిట్లు,చేపల పెంపకం,పుట్టగొడుగుల పెంపకం, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, పీఎం విశ్వకర్మ పథకం అమలుపై కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీ వోలు, ఏపీవోలు, ఏపిఎంలు, ఈసీఎస్ లతో ఐ డి ఓ సి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ నర్సరీల లో ఏదో ఒక మొక్కలు కాకుండా వాతావరణానికి, ఆయుర్వేదంగా అనుకూలమైన మొక్కలు దొరంతో , డెకోమో, యూజీనియా , పండానాజ్ , సుబాబులు, వేప, రావి, గానుగ మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని కెనాల్ ల రెండు వైపులా జామాయిల్, బాంబు, సుబాబుల్ మరియు యూకలిప్టక్స్ మొక్కలు నాటాలనిఅన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో ప్రభుత్వ ఆఫీసుల్లో, కాళీ ప్రదేశాల్లో మునగ, ఉసిరి, పనస, మారేడు, మేడి, అల్లనేరేడు మొక్కలు నాటాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు తమ పరిధిలోని గృహాలు ప్రభుత్వ ఆఫీసులు పంచాయతీ ప్రదేశాలు బట్టి ఎన్ని మొక్కలు పడతాయో అంచనా వేసుకోవాలని దాని ప్రకారం మొక్కల పెంపకం చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయం: జిల్లాలో 1,63 వేల ఎకరాల్లో వరి సాగు, 85 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు, రెండు లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతుందని, రైతులకు వీటి సాగుతో పాటు అంతర్ పంటలు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు ప్రత్యామ్నాయంగా డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఆయిల్ ఫామ్ అంతర్ పంటలుగా మోరింగా సాగు, మునగ సాగు,చేపల పెంపకం, బోర్ ఉన్న పంట పొలాల్లో పందిరి సాగు ద్వారా కూరగాయల పెంపకం చేపట్టడం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని ఆ విధంగా సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ పంటల సాగుకు అవసరమైన ఫామ్ పౌండ్, సాగుకు అవసరమైన గుంతలను ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టవచ్చని ఆయన తెలిపారు. ఐదు సంవత్సరాలు దాటిన ప్రతి ఆయిల్ ఫామ్ తోటల్లో కోకో సాగును చేపట్టడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. జిల్లాలో 1,50,000 ఎకరాల్లో మునగ సాగు లక్ష్యంగా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో చేపల పెంపకం,పుట్టగొడుగుల పెంపకం, అజోల్ల పెంపకం, నాటు కోళ్ల పెంపకం బాతుల పెంపకం ద్వారా అధిక లాభాలు ఆర్జించవచ్చని, దానికి తగిన అవగాహన కల్పించాలని అన్నారు.మహిళా శక్తి యూనిట్లు: జిల్లాలో మహిళా శక్తి సమాఖ్య ద్వారా ఏర్పాటు చేస్తున్న మహిళా శక్తి యూనిట్లలో ఆహార సంబంధిత క్యాంటీన్లు, తినుబండారాలు, సాంప్రదాయ వంటలు తయారీ మీద దృష్టి సారించాలన్నారు. మహిళా శక్తి యూనిట్లలో తమ వస్తువుల అమ్మకంలో ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలన్నారు. జిల్లాలో మంజూరైన 15 చేపల పెంపకం యూనిట్లను ఈ నెల చివరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక:జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా అన్ని పంచాయతీలలో పంచాయతీలకు సొంత భవనాలు ఉన్నాయా, లేదా, అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వ భవనాలు ఉన్నాయా, అద్దె భవనాలు ఉన్నాయా, పంచాయతీల్లో అప్రోచ్ రోడ్లు, అంతర్గత రోడ్లు, పంట పొలాలకు వెళ్ళు రోడ్ల వివరాలు, అంగన్వాడీలు, వివరాలు, గ్రామపంచాయతీలో నిర్వహించు సంత వివరాలు, ఉన్నటువంటి కెనాల్ మరియు వాగుల వివరాల తో కూడిన సమగ్ర నివేదికను ఈ నెల 20వ తారీకు లోగా నిర్దేశించిన పట్టిక ద్వారా అందజేయాలని ఆదేశించారు. ఈ నివేదికల ద్వారా గ్రామపంచాయతీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి, పంచాయతీలను అభివృద్ధి పరచడానికి అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.పీఎం విశ్వకర్మ పథకం: జిల్లాలో ఇప్పటివరకు పీఎం విశ్వకర్మ పథకం కు 11500 దరఖాస్తులు మాత్రమే వచ్చాయని, ప్రతి గ్రామపంచాయతీలో 18 కులవృత్తులు చేసే వారందరూ ఈ పథకానికి అర్హులని ఆయన అన్నారు. ప్రతి పంచాయతీ కార్యదర్శి తమ పంచాయతీ పరిధిలోని 18 కులవృత్తులు చేసే వారి అందరి కి ఈ పీఎం విశ్వకర్మ పథకం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, అదనపు డిఆర్డిఓ ఎన్ రవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా ఇండస్ట్రీస్ మేనేజర్ పృథ్వి, శ్రీనిధి ఆర్ఎం శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి పూలతో కాకుండ కృత్రిమ పూలతో బతుకమ్మ

**చూపరులను ఆకట్టుకుంటున్న వైనం**



**పాల్వంచ అక్టోబర్ 9 (ఎండి జైనుల్లా బుద్దీన్ /నవభూమి ప్రతినిధి) :** కృత్రిమ పూలతో తయారు చేసిన బతుకమ్మలు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దారిన వచ్చి, పోయే వాళ్లంతా కృత్రిమ పూలతో తయారు చేసిన బతుకమ్మల వద్ద కొద్ది సేపు ఆగి, వాటిని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సహజంగా లభించే ప్రకృతి ద్వారా లభించే పూల తో తయారు చేసిన బతుకమ్మ ల కంటే, కృత్రిమ పూలతో తయారు చేసిన బతుకమ్మ లు మరింత ఆకర్షనియంగా కనబడుతున్నాయి. దీంతో ఆ రహదారి న వెళ్లే వారంతా వాటి వైపు నుండి చూపును మరల్చుకోలేక పోతున్నారు. మరి కొంత మంది అయితే వాటిని చూస్తూ అక్కడే నిలుచుండి పోతున్నారు. పట్టణ పరిధి లోని శాస్త్రి రోడ్ లో ఉన్న స్వాగత్ హసీమా ఫాన్సీ షాప్ యజమాని షేక్ కబీర్ ముస్లిం అయినప్పటికి బతుకమ్మ పండుగ పై ఉన్న అభిమానం తో తన షాప్ లో లభించే వస్తువులతో బతుకమ్మ లను తయారు చేసి, వాటిని అందంగా అలంకరించి, తన షాప్ ముందు భాగంలో అమర్చాడు. దీంతో అ రోడ్డు పట్టణం లోనే ప్రధాన రహదారి కావటం తో దారిన వెళ్లే వాళ్లంతా బతుకమ్మ లను ఇలా కూడా తయారు చేయవచ్చా....? అని ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. తన షాప్ లో లభించే రకరకాల ప్లాస్టిక్ పూల తో బతుకమ్మలను అలంకరించి, వాటిపై చమ్కీలు ఏర్పాటు చేయటం తో పాటు, వాటి మధ్య భాగంలో విద్యుత్ లైట్స్ అమర్చటం తో వాటి శోభా వర్ణతీతం. కేవలం అలంకరణ కోసం తన షాప్ ముందు ఉంచిన కృత్రిమ పూలతో తయారు చేసిన బతుకమ్మలను ఇవి అమ్మేవేనా....? వీటి ధర ఎంత....? అని ఆడుతున్నట్టు షాప్ యజమాని కబీర్ తెలిపారు. ప్రకృతి పూల ధరలు మండిపడుతున్న ప్రస్తుత తరుణం లో కృత్రిమ పూల తో తయారు చేయటం బెటర్ అని వాటిని చూసిన కొంత మంది అనుకోవటం వినిపించింది.




కుల మతాలకు అతీతంగా ఈ షాప్ యజమాని తన షాప్ ద్వారా వస్తువులను విక్రయించటం ఆనవాయితి గా వస్తుంది. సంవత్సరం లో వచ్చే అన్ని పండుగలకు సంబందించిన వస్తువులు విక్రాయి స్తుంటాడు ఈ చిరు వ్యాపారి కబీర్. తన కున్నత లోనే షాప్ నడుపుకుంటూ, సేవ కార్యక్రమా లలో కూడా తన దైన ముద్ర వేసుకున్నాడు. తన చిరు వ్యాపారం ద్వారా వచ్చే లాభం లో పేద వారికి కొంత భాగం పంచాలన్న దే తన అభిప్రాయమన్నారు. ఎండ కాలం లో కూడా ప్రజల దాహర్తి ని తీర్చేందుకు ఫ్రిడ్జ్ లు ఏర్పాటు చేసి, మినరల్ వాటర్ కొనుగోలు చేసి, ప్రజలకు అందిస్తుంటారు ఈ వ్యాపారి కబీర్. పేద వారికి ఈ వ్యాపారి చేస్తున్న పలు సేవ కార్యక్రమాలకు పట్టణానికి చెందిన పలువురి ప్రశంసలు కూడా అందుకున్నాడు.

# టేకులపల్లిలో వైభవంగా దేవి శరన్నవరాత్రుల వేడుకలు

**టేకులపల్లి అక్టోబరు 9 నవభూమి ప్రతినిధి:** మండల కేంద్రం టేకులపల్లిలోని బ్రహ్మంగారి వీధిలో బి ఏ ఆర్ జి వి కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి వేడుకలు, పూజలు ఘనంగా కొనసాగుతున్నాయి. దేవి నవరాత్రుల వేడుకల్లో భాగంగా అమ్మవారు ఏడవ రోజు బుధవారం సరస్వతీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు మంతోజు పవన్ కుమార్ ఆచార్యులు సాంప్రదాయ పద్ధతిలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ పూజల్లో భక్తులు, మహిళలు, పిల్లలు, స్థానికులు అధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో పాల్గొంటున్నారు. ఈనాటి వేడుకల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కాగా నిన్న అమ్మవారు మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శనమివ్వగా, భక్తులు పూజలు నిర్వహించారు.









# బిఆర్ఎస్ నుంచి నాలుగు కుటుంబాలు సిపిఐలో చేరిక

## ఎర్ర జెండా కప్పి సాదరంగా ఆహ్వానించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి





**ఖమ్మం రూరల్, నవభూమి, అక్టోబర్ 9 :** మండలంలోని ఏదులాపురం బిఆర్ఎస్ పార్టీ నుంచి నాలుగు కుటుంబాలు బుధవారం సిపిఐ పార్టీలో చేరాయి. వీరికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ జెండా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పొన్నెకంటి ఉపేందర్, వంశీ, ఏర్పుల లాలయ్య, బుచ్చి రాములు మాట్లాడుతూ... సిపిఐ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్న నమ్మకంతోనే పార్టీలో చేరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మెడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కరరావు, ఐ ఏ ఎల్ జాతీయ సమితి సభ్యులు ఓరుగంటి శేషగిరి, మండల సమితి సభ్యులు వెన్నం భాస్కరరావు, మెడకంటి పెద్ద వెంకటరెడ్డి, వెంపటి సురేందర్, మామిడి శంకర్ రెడ్డి, వెంపటి రాము, మేళ్లచెరువు పెద్ద లాలయ్య, పొన్నెకంటి రామకృష్ణ, రామిశెట్టి మహేష్, మేళ్లచెరువు వెంకన్న, ఏఐటీయూసీ నాయకులు టేకుమట్ల శ్రీను, మేళ్లచెరువు గురవయ్య, ఏర్పుల బ్రహ్మం, ఏర్పుల బాలు, పొన్నెకంటి చక్రవర్తి, యువజన సంఘం నాయకులు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, గణపారపు ఉపేందర్, దండి రమేష్, మామిడాల కిరణ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ హెడ్ క్వార్టర్‌లో ఘనంగా ఆయుధపూజ

## ఆయుధ పూజలో పాల్గొన్న ఎస్పీ రోహిత్ రాజు





**కొత్తగూడెం అక్టోబర్ 9 నవభూమి ప్రతినిధి :** హేమచంద్రాపురం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో దసరా నవరాత్రుల సందర్భంగా ఆయుధ పూజను ఘనంగా బుధవారం ఏర్పాటు చేశారు.ఈ పూజా కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు, అడిషనల్ ఎస్పి టి.సాయిమనోహర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ పాల్గొన్నారు. ఆయుధ పూజ అనంతరం వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడంలో భాగంగా బుధవారం ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందికి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించండి

## పొంగులేటికి వినతి పత్రం సమర్పించిన వేల్పుల



**జూలూరుపాడు,అక్టోబర్ 09 (నవభూమి ప్రతినిధి) :** రెవెన్యూ,గృహనిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉద్యమకారులు వేల్పుల నర్సింహారావు బుధవారం మంత్రివర్యుల స్వగ్రామం కల్లూరు మండలం నారాయణపురం నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సుదీర్ఘకాలం ఎన్నో త్యాగాలు చేసి తెలంగాణ రాష్ట్రం సిద్ధించే వరకు అలుపెరుగని పోరాటం చేసి అనేక కేసుల లో జైలు పాలైన తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా సముచితమైన అవకాశాలు కల్పించాలని వినతి పత్రం సమర్పించారు.

# ఆర్‌టిసి బస్ ఆటో ఢీ: ఇద్దరు మృతి



**జూలూరుపాడు,అక్టోబర్ 09 (నవభూమి ప్రతినిధి) :**మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామ సమీపంలో బుధవారం ఆటో ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు.మృతులు పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన గుగులోతు మనోహర్ (20), బానోత్ సంతోష్ (24) గా గుర్తించారు.ఆటో కొత్తగూడెం నుంచి జూలూరుపాడు వైపు వెళుతుంది.మణుగూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు జూలూరుపాడు వైపు నుంచి కొత్తగూడెం వెళు తుంది.సంఘటన స్థలాన్ని పోలీసు అధికారులు సి ఐ ఇంద్రసేనారెడ్డి, యస్ ఐ రాణా ప్రతాప్ సందర్శించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎంబిబిఎస్ విద్యార్థినికి కుటుంబ సభ్యుల సన్మానం

## రూ.20 వేల ఆర్థిక సాయం

**గుండాల అక్టోబర్ 9 నవభూమి :** ఇటీవల వెలువడిన నీట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ లో సీటు సాధించిన వద్ద వీర కుమారిని వారి బంధువులు, కుటుంబ సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేక ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యనభ్యసించిన వీర కుమారి ఎంబిబిఎస్ సీటు సాధించడం మాకు గర్వకారణంగా ఉందన్నారు. నిరుపేద కుటుంబం కావున మాకు చేతనైనంత సహాయం అందించడం జరిగిందని తెలిపారు. దాతలు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని ఈ సందర్భంగా వాడు కోరారు. అనంతరం రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఈసం బుచ్చి రాములు, బోడెమ్మ, కోరం నాగేశ్వరరావు, పద్మ, ఈసం మల్లేష్, బయమ్మ, మడే నాగేశ్వరరావు, రమాదేవి, ఈసం శ్రీనివాస్, అమరావతి, కాంతారావు, కవిత తదితరులు పాల్గొన్నారు



# అన్ని దానాల కన్న అన్న దానం మిన్న

### రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

### పాల్వంచలో పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న కొత్వాల








**పాల్వంచ అక్టోబర్ 9 నవభూమి ప్రతినిధి:** అన్నీ దానాల కన్న అన్న దానం మిన్న అనీ, అన్న దానం మహా దానమని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శ్రీ దేవీ నవరాత్రి మహొత్సవాలలో భాగంగా ఏడవ రోజు బుధవారం పాల్వంచ లోని పలు మండపాల్లో అమ్మ వారికి సరస్వతి దేవి అవతారంతో అలంకరించారు. ఈ సందర్భంగా మండపాల వద్ద అన్న సంతర్పణ చేశారు. పాల్వంచ పట్టణ పరిధిలోని పాత పాల్వంచ మైసమ్మతల్లి దేవాలయం, కేటీపీఎస్ రాధాకృష్ణ దేవాలయంలో, బొల్లోరి గూడెంలో జరిగిన అన్నదాన కార్యక్రమాలను కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అన్నదానం ఏంతో పవిత్రమైనదన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నాయకులు వై వెంకటేశ్వర్లు, సందు ప్రభాకర్, నిర్వాహకులు మనసం శరత్, వంగా రమేష్, కోసూరి కిరణ్, మల్లేష్, పాశం నాసరయ్య, ముత్యాల కోటేశ్వరరావు, కిలారి సుజాత, హర్షవర్ధన్, వెంకట నారాయణ, సురేష్, ధనలక్ష్మి జ్యువలరీ రాము, వసుందర జ్యువలరీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**ఏనుకూరు, నవ భూమి, అక్టోబర్ 9:** నూతన వధూవరులను వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, డిసిసి అధ్యక్షులు పువాళ్ల దుర్గ ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు ఆశీర్వదించారు.మండల పరిధిలోని సూర్య తండా గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గుగులోత్ లచ్చిరాం నాయక్, భద్రమ్మ దంపతుల కుమారుడు గోవర్ధన్, మంజుల వివాహానికి బుధవారం ఆయన హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి పిల్లాపాపలతో అన్యోన్యంగా ఉండాలని దీవెనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు,జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మండల మహిళా అధ్యక్షురాలు కొప్పుల ప్రభావతి రెడ్డి,నాయకులు వేముల కృష్ణ ప్రసాద్, మేడ ధర్మారావు, వీరు నాయక్,తాళ్లూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- రఘునాథపాలెం మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల











**రఘునాథపాలెం, నవభూమి, అక్టోబర్ 09:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. బుధవారం మంత్రి, రఘునాథపాలెం మండలంలో పలు గ్రామాలలో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రఘునాథపాలెం మండలంలో మంత్రి పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు రూ. 14 లక్షలతో మంగ్యాతండాలో చేపట్టిన (3 ) అంతర్గత సి.సి. రోడ్డు, డ్రైయిన్ల నిర్మాణ పనులకు, రూ. 14 లక్షలతో కె.వి. బంజరలో చేపట్టిన (2 ) అంతర్గత సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 29 లక్షలతో మూల గూడెంలో చేపట్టిన (4) అంతర్గత సి.సి. రోడ్డు, డ్రైయిన్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రఘునాథపాలెం మండలం వ్యాప్తంగా ఇల్లు లేని, గుడిసెలు, రేకుల షెడ్డులలో ఉంటున్న పేదల జాబితాను తీసుకోవాలని, ముందస్తుగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకోవడం జరుగుతుందని, దశల వారీగా ఇండ్లు లేని వారందరికీ ఇండ్లు అందేలా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రఘునాథపాలెం మండలంలో 72 అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలు ఉండాలని, పెండింగ్ లేకుండా అంగన్వాడి భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని, కొత్త భవనాలు లేని కేంద్రాలకు ప్రతిపాదన సమర్పించాలని, పాఠశాలల అభివృద్ధికి అవసరమైన పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. 2 లక్షల కంటే ఎక్కువ రుణాలు ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకటించి రుణమాఫీ పూర్తి చేస్తామని మంత్రి అన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ పథకం అందుతుందని ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామాలలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని, నీళ్లు రోడ్డుపై నిలవకుండా డ్రైయిన్లు కూడా నిర్మిస్తున్నామని, వర్షపు నీరు నేరుగా డ్రైయిన్లకు వచ్చే విధంగా రోడ్ల నిర్మాణం పక్కాగా జరగాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గుండాల విద్యార్థికి డియస్సీలో ఉద్యోగం




**గుండాల అక్టోబర్ 9 నవభూమి :** గుండాల మండల కేంద్రానికి చెందిన ఈసం జంపరాజు డిఎస్సీ 2024 ద్వారాఎంపికై బుధవారం హైదరాబాద్ లో నియామక పత్రం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గుండాల ప్రజలు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు

## పత్తి దళారులు రెడీ



**కొత్తగూడెం-నవభూమి :** రైతులు నానాకష్టాలు పడి పండిస్తున్న పత్తి పంటపై ప్రతి యేటా దళారులు మాటు వేసి వారి కష్టాన్ని దోచుకుంటున్నారు. ఏకంగా ఇంటికెళ్లి మరీ పత్తిని కొనుగోలు చేస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కాంటా తూకం పేరుతో, తరుగు పేరుతో మోసాలకు పాల్పడుతూ రైతులను నిలువునా ముంచుతున్నారు. ప్రతి ఏడాది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2 లక్షల ఎకరాలకు పైగా పత్తి పంటను సాగు చేస్తున్నారు.

# మృతుని కుటుంబానికి రూ.5 లక్షల చేయూత



**ఏనుకూరు, నవభూమి, అక్టోబర్ 9 :** 108 వాహనంలో 15 సంవత్సరాలుగా డ్రైవర్ గా పనిచేసిన బెజవాడ కృష్ణ యాదవ్ అనారోగ్యంతో గత సంవత్సరం మృతి చెందాడు. బెజవాడ కృష్ణ యాదవ్ కుటుంబానికి ఈ ఎం ఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఈఎంఏ దుర్గాప్రసాద్ చేతుల మీదుగా ఐదు లక్షల చెక్కును బుధవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన కృష్ణ యాదవ్ 108 వాహనంలో ప్రారంభం నుండి డ్రైవర్ గా పనిచేసి ఎన్నో సేవలు అందించాడు. ఆయన సేవలను గుర్తించిన సంస్థ కుటుంబానికి 5 లక్షల రూపాయలు అందించి ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మహేందర్, అన్వేష్ పాల్గొన్నారు.

# సరస్వతి స్వామీజీ పై చర్యలు తీసుకోవాలి



**గార్ల, నవభూమి, అక్టోబర్ 9 :** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ముస్లీం ల ఆరాధ్య దైవమైన మహ్మద్ సల్లల్లాహు సల్లంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన స్వామిజీ నరసింహ సరస్వతి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గార్ల జమా మసీద్ కమిటీ, ముస్లీం పెద్దలు బుధవారం గార్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులకు అందించిన ఫిర్యాదు ప్రతులను జమా మసీద్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ షఫీయోద్దీన్ స్థానిక విలేఖరులకు అందించారు. కోట్లాదిమంది ముస్లింల మనోభావాలను కించపరిచే విధంగా నరసింహ సరస్వతి స్వామి మాట్లాడం సరైన విధానం కాదని, సరస్వతీ స్వామి పై చట్ట పరమైన పరమైన చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమా మసీదు కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ బుడాన్, సభ్యులు మహ్మద్ అక్తర్, షేక్ యాకుబ్ జానీ, మహ్మద్ హైమద్, మహ్మద్ ఖదీర్, ఎస్ కె యాకుబ్ పాషా, ఎస్ కె అబ్జల్, షమీ, షేక్ మదార్, షేక్ మౌలానా, యాసిన్, తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్



**కొత్తగూడెం (భద్రాచలం ) అక్టోబర్ 9 నవభూమి ప్రతినిధి:** ఐటీడీఏ పరిధిలోని ఆదివాసి గిరిజన గ్రామాలలో గిరిజన మహిళలకు, కుటుంబాలకు ఐటిడిఏ ప్రాజెక్ట అధికారి బి. రాహుల్ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో సద్దుల బతుకమ్మ పండుగ అనేది చాలా పవిత్రమైన పండుగని బతుకమ్మ వేడుకలు ప్రారంభమైన రోజు నుండి ప్రతిరోజు మహిళలు వివిధ అలంకరణలతో వివిధ రూపాలతో బతుకమ్మలను తయారుచేసి చిన్న పెద్ద అందరు కలిసి చాలా సంతోషంగా పాటలు పాడుతూ, బతుకమ్మల ఆటలు ఆడి ఒకరినొకరు సంతోషాన్ని పంచుకుంటారని చివరి రోజు తిరొక్క పువ్వులతో బతుకమ్మను చేసి, ఊరంతా ఒకచోటికి చేరి గౌరమ్మను పూజించుకునే గొప్ప పండుగని,సద్దుల బతుకమ్మ ను తయారుచేసి అందరూ ఒకచోట గుమిగూడి ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ పెద్ద ఎత్తున ఊరేగింపుతో బతుకమ్మలను నిమజ్జనం చేసి సంతోషంగా గడుపుతారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పరిధిలో వివిధ శాఖలలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

# పండుగలు ఐక్యమత్యానికి వేదికగా నిలవాలి

**కులమతాలకతీతంగా దసరా ఉత్సవాలు జరుపుకుందాం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**మహా అన్నదాన కార్యక్రమాలను ప్రారంభం**



**కొత్తగూడెం అక్టోబర్ 9 నవభూమి ప్రతినిధి:** ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రతి పండుగను ఐక్యమతానికి వేదికలుగా నిలవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. రామరావం ప్రాంతంలోని 10, 11 వార్డుల పరిధిలోని నెహ్రూ బస్తి, లక్ష్మీటాకీస్ ఏరియా, వన్నందాస్ గడ్డ ఏరియాల్లో ఉత్సవకమిటీలు ఏర్పాటుచేసిన శ్రీ కనకదుర్గ దేవి నవరాత్రి నవరాత్రి మంటపాలను సందర్శించిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ భావితరాలు వాటి ప్రభుఖ్యత చాటడం మంచి పరిణామమన్నారు. యువత నేడు భక్తి మార్గంలో నడుస్తున్నారని, వినాయక చవితి, దేవీ నవరాత్రి ఉత్సవాలు యువత ముందుండి నడిపించడం వల్ల ప్రజల్లో ఐక్యమత్యం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు భూక్య శ్రీనివాస్, పదో వార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ, సిపిఐ నాయకులు గుత్తుల శ్రీనివాస్, సూరిమేని జనార్ధన్, గూగులోత్ శంకర్, బానోతు శ్రీనివాస్, భూక్య మహేష్, ధరావత్ రమేష్, నాయకులు దిలీప్, దిలీప్ గుప్తా, కాంద్రేగుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జింకల తండా వద్ద నూతనంగా నిర్మించనున్న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ స్థలాన్ని పరిశీలించిన మంత్రి తుమ్మల





**రఘునాథపాలెం, నవభూమి, అక్టోబర్09 :** అక్టోబర్ 11న సమీకృత గురుకులాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్న దృష్ట్యా ఖమ్మం నియోజకవర్గ రఘునాథపాలెం మండలం జింకల తండా వద్ద నూతనంగా నిర్మించనున్న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ స్థలాన్ని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు పరిశీలించి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు





**ఖమ్మం రూరల్, నవభూమి, అక్టోబర్ 9 :** మండలంలోని నడిమి తండా గ్రామంలో అమ్మవారి నవరాత్రుల సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు అజ్మీర అశోక్ నాయక్ కుటుంబం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దయాకర్ రెడ్డిని అజ్మీర అశోక్ నాయక్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అజ్మీర రాంకిషన్ నాయక్, అజ్మీర కిషోర్, నాయకులు ధారవత్ నారాయణ, బానోత్ నాగేంద్ర, బానోత్ సాయి, గుగులోత్ శ్యామ్, భూక్యా సర్వర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబురాల్లో ఎస్‌జిఎఫ్






**కొత్తగూడెం అక్టోబర్ 9 నవభూమి ప్రతినిధి ,:** జిల్లా కలెక్టరేట్ లో మంగళవారం రాత్రి ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ సంబురాల్లో ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్(ఎస్ జి ఎఫ్ )ఉమెన్స్ గిల్డ్ జిల్లా కమిటీ బాధ్యులు, సభ్యులు,ఎస్ జి ఎఫ్ ప్రతి నిధులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు మొక్కను అందజేశారు. ఉమెన్స్ గిల్డ్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ నూరి మెహరున్నిసా, ప్రతినిధులు జ్యోతి రాణి, నసీం పాషా,పద్మ, సోనా, కళ్యాణి, జానకి, ఉమా,ఎస్ జి ఎఫ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ మహమ్మద్ ఖాసీం, జిల్లా అధ్యక్షులు లోగాని శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతులు బయో మందుల వాడకాన్ని తగ్గించాలి



**గార్ల, నవభూమి, అక్టోబర్ 9 :** పంట లకు బయో మందుల వాడకాన్ని తగ్గించాలని, బయో మందుల వల్ల తెగుళ్ళు సోకి పంట దిగుబడి తగ్గిపోతుందని గార్ల మండల వ్యవసాయ శాఖాధికారి కె రామారావు రైతులకు సూచించారు. మండలం పరిధిలోని మద్దివంచ లో బుధవారం వరి క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం వరి పొట్ట దశలో ఉన్నందున దోమకాటు, ఆకు ముడత, కాండం తొలిచే తెగుళు ళ్ళ సోకి పంటంత నెలవారి పోతుందని, వీటి నివారణకు వ్యవసాయ శాఖాధికారులు సూచించే క్రిమిసంహారక మందులను పిచికారి చేయాలని సూచించారు. రైతులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరుచుకొని పంటలను సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మేఘన, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలి

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు

### 20వ డివిజన్‌లో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం,నవభూమి బ్యూరో, అక్టోబర్ 09 :** 20వ డివిజన్ లో ప్రభుత్వం మంజూరు చేసిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని, పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. బుధవారం 20వ డివిజన్, సాయి నగర్ లో టి.యు.ఎఫ్. ఐ.డి.సి. నిధులు రూ. 50 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, 20వ డివిజన్ లో 3 సిసి రోడ్డు నిర్మాణ పనులకు ప్రభుత్వం రూ. 50 లక్షలు మంజూరు చేసిందని, ఈ నిధులను సద్వినియోగం చేసుకుంటూ నాణ్యతతో కూడిన రోడ్లు వేయాలని సూచించారు. ఖమ్మం నగరంలో పెద్ద ఎత్తున చెట్లు పెంచి గ్రీనరీ నగరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని, నూతనంగా నిర్మించే రోడ్ల దగ్గర కూడా చెట్లు నాటేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, 20వ డివిజన్ కార్పొరేటర్ బి. ప్రశాంత లక్ష్మీ, కార్పొరేటర్ కమర్తపు మురళీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇచ్చిన ప్రతి మాట, హామి అమలుకు కృషి

### రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### సత్యనారాయణ పురం టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్‌లో కళ్యాణలక్ష్మీ, సిఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి





**ఖమ్మం, నవభూమి బ్యూరో,అక్టోబర్ 09 :** ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇచ్చిన ప్రతి మాట, హామి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి సత్యనారాయణ పురం టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వ విజయ్ బాబు లతో కలిసి 36 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి పథకం క్రింద ఒక్కో జంటకు లక్షా 116 రూపాయల చొప్పున మొత్తం 36 లక్షల 4 వేల 176 రూపాయలను, అలాగే 92 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మొత్తం 32 లక్షల 29 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదల సంక్షేమానికి కృషి చేస్తూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని క్రమ పద్ధతిన అమలు చేయడం జరుగుతుందని అన్నారు. కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల ద్వారా ప్రభుత్వం అందించే సహాయం ప్రజలకు ఉపయోగపడాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ జి. గణేష్, ఖమ్మం రూరల్ మండల తహశీల్దార్ రాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాందాస్

**కొత్తగూడెం అక్టోబర్ 9 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం పట్టణం మేదర బస్తి శ్రీ కనకదుర్గ అమ్మవారి నీ బుధవారం దర్శించుకున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అమ్మవారు తొమ్మిది రోజులు నవరాత్రి పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా చేసుకోవాలని శ్రీ కనకదుర్గ అమ్మవారు ఆశీస్సులు బస్తి వాసులకు కలగాలని అష్ట ఐశ్వర్యాలు కలిగి కొత్తగూడెం పట్టణ ప్రాంతా ప్రజానీకానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆకాంక్షించారు. మేదర బస్తి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు గుగులోతు కృష్ణ, రాయల శాంతయ్య, పల్లపు వెంకటేశ్వర్లు, మాలోత్ బలరాం, నరసింహారావు, రవీందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు



# జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ పక్కదారిపై విచారణ పూర్తి

### దోషులపై చర్యలు.. రెవెన్యూ రికవరీ యాక్ట్ అమలు

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ



**ఖమ్మం, కలెక్టరేట్, నవభూమి, అక్టోబర్09 :** జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ ప్రక్కదారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత రబీ, ఖరీఫ్ కు సంబంధించి రైతుల నుండి ధాన్య సేకరణ చేసిన పిదప ధాన్యాన్ని మిల్లింగ్ చేసి, కస్టమ్ మిల్లింగ్ రైస్ ను తిరిగి ఇచ్చుటకు గాను జిల్లాలోని రైస్ మిల్లులకు వాటి వాటి సామర్థ్యం మేరకు ధాన్యం కేటాయింపులు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇట్టి ధాన్యాన్ని మిల్లింగ్ చేసి, తిరిగి ప్రజావసరాల నిమిత్తం బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించాల్సిన బాధ్యత మిల్లర్లపై ఉందని అదనపు కలెక్టర్ అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏ మిల్లర్ వద్ద ఎంత ధాన్యం ఉంది, కస్టమ్ మిల్లింగ్ రైస్ కి ఎంత ధాన్యం ఇచ్చారు, ఇంకా ఎంత రావాల్సి ఉంది వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సిన బాధ్యత పౌరసరఫరాల శాఖ అధికారులపై వుందని అదనపు కలెక్టర్ తెలిపారు. గత నెల 24న చేపట్టిన తనిఖీల్లో కొన్ని మిల్లుల్లో కేటాయించిన ధాన్యం నిల్వలు లేనట్లుగా గుర్తించి, ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. మిల్లులకు సంబంధించి సిఎంఆర్ రైస్ అందజేత, ధాన్యం నిల్వలపై పౌరసరఫరాల సంస్థ విచారణ జరపగా, అధికారుల బాధ్యతలు, విధుల నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టడం జరిగిందన్నారు. విచారణ పూర్తిచేసి విచారణ నివేదిక జిల్లా కలెక్టర్ కు సమర్పించడం జరిగిందని అదనపు కలెక్టర్ అన్నారు. చట్ట ప్రకారం బాధ్యులపై త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. సిఎంఆర్ ప్రక్కదారి పట్టించిన మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం, విధుల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అధికారులపై శాఖాపర చర్యలు చేపట్టనున్నట్లు అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సేవలందించే పార్టీలకే ప్రజాదరణ

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

### వన్నందాసుగడ్డలో సిపిఐలో చేరిన నాయకులు

**కొత్తగూడెం అక్టోబర్ 9 నవభూమి ప్రతినిధి :** నాటి నుంచి నేటివరకు రామవరం ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని, వారి ఆశలు, ఆకాంక్షలు అనుగుణంగా సిపిఐ ప్రజా సేవకు అంకితమైందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. రామవరం ఏరియా 11వ వార్డు వన్నందాసుగడ్డకు చెందిన బానోత్ శ్రీను, అర్జున్, బానోతు శ్రీను, అర్జున్, బానోతు సక్రు, సురేష్, రమేష్, మహేష్, భిక్కులాల్ తదితరుల నేతృత్యంలో బుధవారం వన్నందాస్ గడ్డలో బుధవారం జరిగిన సమావేశం సందర్బంగా సాబీర్ పాషా సమక్షంలో 20కుటుంబాలు సిపిఐలో చేరాయి. వీరికి యెర్ర కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా సాబీర్ పాషా మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో ఉంటూ వారికి సేవలందించిన పార్టీలని ప్రజలు ఆదరిస్తారని, ఓట్లకోసం, సీట్లకోసం ప్రాకులాడే పార్టీ కమ్యూనిస్టు పార్టీ కాదన్నారు. పార్టీలో చేరుతున్న వ్యక్తులు ప్రజాసంఘాల భాధ్యతలు తీసుకొని తమ ప్రాంతంలోని ప్రజలకు సేవలందించాలని త్వరగా పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఎమ్మెల్యే కూనంనేని నేతృత్వంలో రామవరం ప్రాంతప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శ్వాశ్వతంగా పరిష్కరించుకుందామన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు భూక్య శ్రీనివాస్, మునిగడప పద్మ, జిల్లా నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, జనార్ధన్, గుత్తుల శీను, గుగులోతు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వాములకు అన్నదాన వితరణ

## ప్రారంభించిన ఏబీవీపీ జిల్లా అధ్యక్షుడు రజినీకాంత్





**కల్లూరు, నవభూమి, అక్టోబర్ 9 :** అయ్యప్ప స్వాములకు ఏర్పాటుచేసిన అన్నదాన వితరణ కార్యక్రమాన్ని బుధవారం అఖిల భారత అయ్యప్ప ధర్మపురి సభ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కాటేపల్లి రజనీకాంత్ స్వామి ప్రారంభించారు. అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ, అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో మధిర రోడ్ లో గల నాగువండి శ్రీనివాసరావు కొత్త బిల్డింగ్ నందు అయ్యప్ప అన్నదాన వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. తొలుత ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అయ్యప్ప స్వామి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి గురు స్వామి రాధాకృష్ణ నాయర్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప ధర్మపురి సభ (ఏబీఏపీ) కల్లూరు బ్రాంచ్ అధ్యక్షులు లంక అప్పలనాయుడు, అయ్యప్ప భక్తులు ఎం వేణు, వెంకటేశ్వరరావు, కిషోర్, భరత్, శ్రీనివాసరావు మాధవరావు, కోటి, కిరణ్, సురేష్, సొంగల రాంబాబు, సాగర్, శ్రీకృష్ణ దేవరపల్లి మురళి పాల్గొన్నారు.

# బతుకమ్మ ఆడుతూ.. సందేశమిస్తూ..

**మామిళ్లగూడెం–నవభూమి** : బతుకమ్మ అంటే.. మహిళలు, యువతులు సేకరించిన తీరొక్క రంగు పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడుతారు. సందడి చేస్తారు. కానీ.. ఖమ్మం జిల్లా ఎక్సైజ్ పోలీసులు ఆ శాఖ కార్యాలయ ప్రాంగణంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి సే.. నో డ్రగ్స్ అంటూ ప్లకార్డులు చేబూని వినూత్న రీతిలో బతుకమ్మలు పేర్చారు. సమాజానికి మంచి సందేశం ఇవ్వాలనే సంకల్పంతో సే.. నో డ్రగ్స్ అంటూ పూలతో తయారు చేసిన బతుకమ్మలను తయారు చేసి ఆడిపాడారు. డయల్–1098ను పూలతో తీర్చిదిద్ది మంచి సందేశాన్ని అందించారు. బతుకమ్మల రూపంలో మంచి సందేశాన్ని అందించిన సిబ్బందిని ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో మహిళా అధికారులతోపాటు సహాయ కమిషనర్ గణేశ్, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కొత్తగూడెం ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయంలో

# ఘనంగా బతుకమ్మ వేడుకలు









**కొత్తగూడెం అక్టోబర్ 9 నవభూమి జిల్లా బ్యూరో:** జిల్లా కేంద్రమైన కొత్తగూడెం లోని నీటి పారుదల శాఖ సర్కిల్ కార్యాలయంలో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్ఈ ఎస్. శ్రీనివాసరెడ్డి సూచనలతో కార్యాలయ ఉద్యోగులు తీరొక్క పూలతో బతకమ్మను పేర్చి ఆడి పాడారు. తెలంగాణలో సద్దుల బతుకమ్మ పండుగ అనేది చాలా పవిత్రమైన పండుగని, బతుకమ్మ వేడుకలు ప్రారంభమైన రోజు నుండి ప్రతిరోజు మహిళలు వివిధ అలంకరణలతో, వివిధ రూపాలతో బతుకమ్మలను తయారుచేసి చిన్నా పెద్దా అందరూ కలిసి చాలా సంతోషంగా పాటలు పాడుతూ, బతుకమ్మల ఆటలు ఆడి ఒకరినొకరు సంతోషాన్ని పంచుకుంటారు. చివరి రోజు తిరొక్క పువ్వులతో బతుకమ్మను చేసి, ఊరంతా ఒకచోటికి చేరి గౌరమ్మను పూజించుకునే గొప్ప పండుగని, సద్దుల బతుకమ్మ ను తయారుచేసి అందరూ ఒకచోట గుమిగూడి ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ పెద్ద ఎత్తున సందర్భంగా ఇరిగేషన్ అధికారులు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలు జరుపుకునే పవిత్రమైన గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. కొత్తగూడెం ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయంలో గతంలో ఎన్నడూ లేని విధంగా బతుకమ్మ వేడుకలను ఘనంగా ఘనంగా నిర్వహించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగిన బతుకమ్మ వేడుకలకు కూడా ఇక్కడి ఉద్యోగులు వెళ్ళి పాలుపంచుకున్నారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండింగ్ ఇంజనీర్ మహేశ్వరరావు, డిఈఈ లు ఎస్ కె ఇస్మాయిల్, కళావతి, సూపరింటెండెంట్ వీరన్న, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు తుమ్మలపల్లి మహతి ప్రియ, నిరోషా, పూజిత, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## జి.యస్.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# ఘనంగా బతుకమ్మ సంబురాలు




**కొత్తగూడెం అక్టోబర్ 9 నవభూమి ప్రతినిధి:** డాక్టర్ జి.యస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, మాజీ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు పిలుపు మేరకు, శ్రీనగర్ కాలనీ, 3వ లైన్ లో జనహిత ప్రాంగణంలో తెలంగాణలో పూల పూజించే పండుగను, కొత్తగూడెం ఆడపడుచులు పెద్ద ఎత్తున ప్రతిరోజు హాజరవుతూ 8వ రోజు బుధవారం వెన్నముద్ద బతుకమ్మను ఆట, పాటలతో, కోలాటాలతో సంతోషంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.యస్.ఆర్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు, ట్రస్ట్ మేనేజర్ చంద్రగిరి, అంజి, ట్రస్ట్ సభ్యులు ఆరెల్లి శ్రీనివాస్, బి.వి.వి.సత్యనారాయణ పాలుగోన్నారు

